


మంగళవారం 1 జూలై 2025 | పేజీలు : 10


# రాష్ట్రంలో బెస్ట్ అవలేబుల్ పథకం 200 కోట్ల ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలి



రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు సంవత్సరాలుగా బెస్ట్ అవైలబుల్ పథకం కింద విద్యార్థులకు చెల్లించాల్సిన దాదాపు 200 కోట్లు ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో ఎస్సీ విద్యార్థులు నరకయాతన పడుతున్నారని రాష్ట్ర ఎస్సి,ఎస్టి కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు డిబిఎఫ్ విన్నవించినది. సోమవారం నాడు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ అధ్వర్యంలో హైదరాబాదు ఎస్సీ ఎస్టీ కమిషన్ కార్యాలయం లో చైర్మన్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్బంగా పి శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 180 ప్రవేట్ పాఠశాలలో బెస్ట్ అవలెబుల్ ఉచిత విద్యా పథకం కింద ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు డే స్కాలర్,రెసిడెన్షియల్ లో 26 వేల కు పైగా విద్యార్థులు చదువుకుంటున్నారన్నారు

# కేంద్రం పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి




కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి కల్పన, బీమా పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం ప్రజావాణి సమావేశ హాలులో కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టి ప్రవేశపెట్టిన పథకాలపై లీడ్ బ్యాంకు మేనేజర్ నరసింహమూర్తి ఇతర అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాల కల్పన కోసం ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం (పి.ఎం.ఈ.జి.పి), పేదలకు జీవిత బీమా కల్పించేందుకు ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి యోజన..

# ప్రభుత్వం వెంటనే చెత్త ట్రాక్టర్లను పునరుద్ధరించాలి

గ్రామాల అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కనీసం పంచాయతీ ట్రాక్టర్లలో డీజిల్ పోయలేని స్థితిలో ప్రభుత్వం నడుస్తుందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆరోపించారు . సోమవారం మండల కేంద్రమైన కౌడిపల్లి లో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సార రామా గౌడ్ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా నిలిచిపోయిన చెత్త ట్రాక్టర్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ భారీ ర్యాలీ, నిరసన ,ఎంపీడీవో కార్యాలయం ముట్టడి చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరయ్యారు



# ప్రభుత్వం వెంటనే చెత్త ట్రాక్టర్లను పునరుద్ధరించాలి





? బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ,ఎంపీడీవో కార్యాలయం ముట్టడి.

?కాంగ్రెస్ ప్రభుత్వం పై ధ్వజమెత్తిన ఎమ్మెల్యే సునీత రెడ్డి.

**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్ 30**ం గ్రామాల అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కనీసం పంచాయతీ ట్రాక్టర్లలో డీజిల్ పోయలేని స్థితిలో ప్రభుత్వం నడుస్తుందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆరోపించారు . సోమవారం మండల కేంద్రమైన కౌడిపల్లి లో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సార రామా గౌడ్ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా నిలిచిపోయిన చెత్త ట్రాక్టర్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ భారీ ర్యాలీ, నిరసన ,ఎంపీడీవో కార్యాలయం ముట్టడి చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరయ్యారు .ముందుగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి బి ఆర్ ఎస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఎంపీడీవో కార్యాలయానికి చేరుకొని కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం ఎంపీడీవో శ్రీనివాస్ కి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా సునీత రెడ్డి మాట్లాడుతూ. గ్రామాల అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు బి ఆర్ ఎస్ ప్రభుత్వం కోట్ల నిధులు విడుదల చేసి గ్రామాల పరిశుభ్రత పచ్చదనం కోసం చెత్త సేకరణకు ట్రాక్టర్లను, నీటి కోసం ట్యాంకర్లను, ఆహ్లాదం కోసం హరితహారం, పచ్చదనం కోసం ప్రకృతి వనం గత ప్రభుత్వం ట్రాక్టర్లను పంచాయతీలకు అందిస్తే నేడు దాంట్లో డీజిల్ పోయలేని స్థితిలో ప్రభుత్వం ఉండడం సిగ్గుచేటు అన్నారు. ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే పాలన అనుభవం లేకుండా కాంగ్రెస్ నాయకులు ఇష్టారితిగా మాట్లాడడం విడ్డూరమన్నారు. గ్రామంలో చెత్త పేరుకుపోయిందని గ్రామస్తులు మాజీ మంత్రికి కి విన్నవిస్తే అది జీర్ణించుకోలేక పంచాయతీ కార్యదర్శి కి మెమో ఇవ్వడం ఎంతవరకు సమంజసం అన్నారు . కి మే పంచాయతీలను నడపలేక కార్యదర్శులు, ఇన్చార్జీలు అప్పుల పాలయ్యారని నేడు దిక్కు తోచని స్థితిలో వారున్నారని అన్నారు . నాడు కెసిఆర్ నిరుపేదలు దర్జాగా ఉండాలని ఉద్దేశంతో విలాసవంతమైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందిస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మొక్కుబడిగా అగ్గిపెట్టెలా ఉండే ఇండ్లను నిర్మిస్తుందన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామన్నారు. వెంటనే గ్రామాలలో ట్రాక్టర్లను పునరుద్ధరించి చిత్త సేకరణ చేపట్టాలని, పేరుకుపోయిన మురికి కాలువలు చెత్తాచెదారం తొలగించాలని డిమాండ్ చేశారు. ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. పెంచిన పింఛన్ తులం బంగారం గృహ జ్యోతి పూర్తిస్థాయిలో రుణమాఫీ మహిళలకు స్కూటీ ఇలా ఎన్నో పథకాలకు ఎగనామం పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు చిలుముల దుర్గారెడ్డి ,అమర్ సింగ్ రాథోడ్, సారా కిషోర్ గౌడ్ ,మాజీ ఎంపీపీ రాజు నాయక్ ,మాజీ వైస్ ఎంపీపీ నవీన్ కుమార్ గుప్తా, మాజీ ఎంపీటీసీ గుంజరి ప్రవీణ్ కుమార్ ,మాజీ సర్పంచ్ లు మహిపాల్ రెడ్డి,బండ సాయ గౌడ్, ఎల్లం, సంజీవ్, సత్తయ్య మనోహర్ రెడ్డి ,కాంతారావు,పురుషోత్తం, శ్యాంసుందర్రావు, సుధాకర్ , దూద్యా నాయక్ ,నర్సింలు, యువ నాయకులు పోల నవీన్ కుమార్ ,గొల్ల రవి ,మంగలపర్తి సందీప్ ,బెస్త అనిల్ కుమార్, నాయకులు సంజీవ్, మాణిక్య రెడ్డి,శంకర్, శేఖర్ ,మధు గౌడ్ సత్యనారాయణ రెడ్డి ,గా రెడ్డి సంతోష్ గౌడ్, మద్రి శ్రీను సోషల్ మీడియా కోఆర్డినేటర్ సార ప్రతాప్ గౌడ్ , రవి సాగర్, శంకర్ నాయక్, వెంకన్న, నాయకులు కుత్బుద్దీన్, యదుల్. పోచ గౌడ్, రాయగిరి గౌడ్, మాధవరెడ్డి మండలంలోని వివిధ గ్రామాల నుండి భారీగా తరలివచ్చిన నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో బెస్ట్ అవలేబుల్ పథకం 200 కోట్ల ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలి.

రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు డిబిఎఫ్ వినతి



**రాయపోల్ జూన్ 30 ప్రజా జ్యోతి** రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు సంవత్సరాలుగా బెస్ట్ అవైలబుల్ పథకం కింద విద్యార్థులకు చెల్లించాల్సిన దాదాపు 200 కోట్లు ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో ఎస్సీ విద్యార్థులు నరకయాతన పడుతున్నారని రాష్ట్ర ఎస్సి,ఎస్టి కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు డిబిఎఫ్ విన్నవించినది. సోమవారం నాడు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ అధ్వర్యంలో హైదరాబాదు ఎస్సీ ఎస్టీ కమిషన్ కార్యాలయం లో చైర్మన్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పి శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 180 ప్రవేట్ పాఠశాలలో బెస్ట్ అవలెబుల్ ఉచిత విద్యా పథకం కింద ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు డే స్కాలర్,రెసిడెన్షియల్ లో 26 వేల కు పైగా విద్యార్థులు చదువుకుంటున్నారన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెలరోజులు దాటుతున్న నేటికి పిల్లలను చాలా పాఠశాలలో చేర్చుకొకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందన్నారు. పిజు లు చెల్లించాలని తల్లిదండ్రులను,విద్యార్థులను మానసికంగా వెధిస్తున్నారన్నారు. విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరంలో పాఠ్య,నొట్ పుస్తకాలను నేటికి అందజేయలేదు. కనుక ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ ఫిజు బకాయిలను చెల్లించి ప్రవేట్ పాఠశాల యాజమానుల వేధింపుల నుండి తల్లిదండ్రులను,పిల్లల కాపాడాలని ,చదువులు సాఫిగా కొనసాగేలా చూడాలని కోరుతున్నామన్నారు. ఎస్సి,ఎస్టి కమీషన్ స్పందిస్తూ ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తిసుకెల్లి సమస్యను పరిష్కరిస్తనని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి,వివిధ సంఘాల నాయకులు రాజేష్,మక్తల్ పృద్వీరాజ్ ,శ్రీను,బ్యాగరి వేణు సుధాకర్ ,లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ ఎంపీ ని పరామర్శించిన బిజెపి నాయకులు



**తొగుట జూన్ 30( ప్రజా జ్యోతి):**మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు కి కుడికాలికి రెండు రోజుల క్రితం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో ఆపరేషన్ జరగడంతో ఎంపీ ని తోగుట మండల బిజెపి అధ్యక్షులు చిక్కుడు చంద్రం ముదిరాజ్, ఉపాధ్యక్షులు నంట స్వామి రెడ్డి ప్రధాన కార్యదర్శులు నరసింహ రెడ్డి, తోలుకంటి రాజు మండల కోశాధికారి బోయిని మురళి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.త్వరగా ఆరోగ్యాంగా కోలుకొని ప్రజలతో మమేకం కావాలని కోరుకుంటున్నాం అని చిక్కుడు చంద్రం ముదిరాజ్ అన్నారు.

## పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ అందజేత



**రాయపోల్ జూన్ 30 ప్రజాజ్యోతి:** రాయపోల్ మండల పరిధిలోని అనాజిపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల కు వాటర్ ప్యూరిఫైయర్ ను నీల స్వామి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని పెద్దలు పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రధాన ఉపాధ్యాయులు నర్సింలు మాట్లాడుతూ పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ అందజేసిన నీళ్ల స్వామికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. పాఠశాల అభివృద్ధికి గ్రామ పెద్దలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపేందర్ గౌడ్, రమాదేవి, విద్య వాలంటీర్లు స్రవంతి, మవీనా, స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్రం పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా లోని ప్రతి పంచాయతీ లో**

**క్యాంపు లు నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్( ప్రజాజ్యోతి ) జూన్ 30,** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి కల్పన, బీమా పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. దసోమవారం ప్రజావాణి సమావేశ హాలులో కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టి ప్రవేశపెట్టిన పథకాలపై లీడ్ బ్యాంకు మేనేజర్ నరసింహమూర్తి ఇతర అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాల కల్పన కోసం ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం (పి.ఎం.ఈ.జి.పి), పేదలకు జీవిత బీమా కల్పించేందుకు ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి యోజన (పి.ఎం.జే.జే.బీ.వై), ప్రమాద బీమా కల్పించేందుకు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (పి.ఎం.ఎస్.బీ.వై) ప్రధానమంత్రి జన్ ధన్ యోజన పథకాలను అమలు చేస్తుందని అన్నారు. మూడు నెలలు జులై 01 నుండి సెప్టెంబర్ 30.2025 వరకు ప్రతీ గ్రామ పంచాయతీ లో క్యాంప్ లు నిర్వహించ వలసినదిగా బ్యాంకులను ఆదేశించారు. దానికి అనుగుణంగా రోజు వారి క్యాంప్ లు నిర్వహించ వలసిన గ్రామ పంఛాయతి షెడ్యూల్ లీడ్ బ్యాంక్




మేనేజర్ నరసింహ మూర్తి తయారు చేసి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా అధికారులకి అందచేయటం జరిగినది.అన్ని డిపార్ట్మెంట్స్ బ్యాంక్ లకు సహకరించి క్యాంప్ లు విజయవంతం చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఇందులో మహిళా సంఘ సభ్యులను, జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కూలీలను, ఎన్రోల్మెంట్ చేసే విధంగా మెప్మా, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, సంక్షేమ శాఖ సమన్వ యంతో వ్యవహరించాలని చెప్పారు. ఇదే కాకుండా వివిధ శాఖలలో పనిచేయుచున్న కిందిస్థాయి సిబ్బందిని కూడా ఈ పథకాల పూర్వపరాలు తెలియ పరచాలన్నారు.

# చౌదర్పల్లి లో ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలు

**లిరెండో రోజు కన్నుల పండుగ దుర్గమ్మకు బోనాలు సమర్పణ**

**లిఆకట్టుకున్న శివశత్తుల పూనకాలు**

**పోతురాజుల విన్యాసాలు**

**ప్రజా జ్యోతి రేగోడ్:** ఆషాడ మాసం రెండో రోజు బోనాల పండుగ సందర్భంగా రేగోడు మండలంలోని చౌదర్పల్లి గ్రామంలో దుర్గమ్మ తల్లికి ఉదయం పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి అనంతరం గ్రామ పెద్దలు గ్రామస్తుల ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు శివశత్తుల పూనకాలతో పోతురాజుల విన్యాసాలతో అందరిని ఆకర్షించాయి. వర్షాలు బాగా కురవాలని పంటలు బాగా పండాలని గ్రామం సుభిక్షంగా ఉండాలని అందరూ సుఖసంతోషాలతో జీవించాలని




ప్రతి ఒక్కరు దైవచిందనతో అమ్మవార్లకు బోనాలు సమర్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,మహిళలు,యువకులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇళ్ల సాకారం

**ఇందిరమ్మ రాజ్యం లోనే సాధ్యం**

**ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావు**

**(మెదక్ ప్రజాజ్యోతి )జూన్ 30:** ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలకు ఇండ్ల కల సాకారం చేస్తున్నారని మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలంలో కొరివిల్లి గ్రామం,ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు విస్తృతంగా పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా లకు భూమి పూజ కార్యక్ర మంలో పాల్గొన్నారు. అనంతరం వ్యవసాయ రైతు కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు.కోరివిపల్లి తండా లో తండా ప్రజల అరధ్య ధ్యేవం సేవాలాల్ మహారాజ్ కి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఇల్లు లేని పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలనే ధృడ సంకల్పంతో పని చేస్తుందని, మెదక్ నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే తెలిపారు. రైతు పొలాలలో నాట్లు వేసే కూలీలతో ఎమ్మెల్యే మాట్లాడుతూ నారు ఎప్పుడు పోశారు, విత్తనాలు ఎక్కడ కొన్నారు, వాతావరణ ప్రతికూల అనుకూల పరిస్థితులను సుదీర్ఘంగా వివరించారు. జిల్లాలో రైతులకు



నాణ్యమైన విత్తనాలు పురుగు మందులు అందిస్తున్నామని ఎటువంటి కొరత లేదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. లంబాడి గిరిజనులు సంత్ సేవాలాల్ ఆరాధ్య దైవంగా పూజిస్తారని వారి ఆశీస్సులు ఎప్పుడూ గిరిజనులపై ఉంటాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## పదవి విరమణ. నారాయణఖేడ్ డిపో క్లార్క్ ఎన్ రాములు. సన్మానించిన ఆర్ టి సి సిబ్బంది

**డిపో మేనేజర్ మల్లేశం**



**కల్హే ర్ /నాఖేడ్ 30 జూన్ ట(ప్రజాజ్యోతిఊ** సంగారెడ్డి జిల్లాలోని ఆర్టీసీ డిపోలో సీనియర్ క్లర్క్ పదవి విరమణ పొందిన సీనియర్ క్లార్క్ రాములు ను ఘనంగా సన్మానించడం జరిగినది. డి ఎం మాట్లాడుతూ గత 36 సంవత్సరాల నుండి ఎంతో డిపోకు సేవ చేశాడని ఇలాంటి వ్యక్తి పదవి విరమణ పొందినందుకు చాలా సంతోషంగా ఉందని అలాగే బాధ కూడా ఉందని డిఎం కొనియాడారు ఆయన వెంట అసిస్టెంట్ మేనేజర్ నర్సింలు మెకానికల్ ఇంజనీర్ దశరథరావు సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నందులాల్ మరియు డిపో సూపర్వైజర్లు ఆర్టీసీ స్టాఫ్ మొత్తం ఎన్ రాములు కి అందరూ ఘనంగా సన్మానించారు ఎన్ రాములు గారు డిపో ఉద్యోగం అందరికీ అన్ని విధాల భోజనాలు ఏర్పాటు చేశారు పేరుపేరునా నాతోటి ఉద్యోగస్తులందరికీ ధన్యవాదములు తెలపడం జరిగింది

## పాశమైలారం కెమికల్ కంపెనీ లో జరిగిన అగ్ని ప్రమాద దుర్ఘటన పై దిగ్భ్రాంతి

**మెదక్ ఎంపీ రఘునందన్ రావు**



**మెదక్( ప్రజాజ్యోతి) జూన్** 30 : సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరు మండలం పాశమైలారం లో సిగాచి కెమికల్ కంపెనీ లో జరిగిన అగ్ని ప్రమాద దుర్ఘటన పై మెదక్ ఎంపీ రఘునందన్ రావు సోమవారం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.కాలికి శస్త్ర చికిత్స జరిగి ఆసుపత్రి లో ఉన్న కారణంగా సంఘటనా స్థలానికి వెళ్లలేకపోయానని ఆవేదన వ్యక్త పరిచారు. ఆసుపత్రి నుంచి స్థానిక అధికారులతో ఫోన్ లో మాట్లాడి సహాయక చర్యలకు ఆదేశించారు. ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కోసం ప్రభుత్వం తో మాట్లాడి నష్టపరిహారం వచ్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. కాలి నొప్పి నుంచి కోలుకోగానే బాధిత కుటుంబాలను నని మెదక్ ఎంపీ రఘునంద న్ రావు వెల్లడించారు.

## రైతులకు వానకాలం పంటలపై సూచనలు,,



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 30:** శివ్వంపేట రైతు వేదికలో సోమవారం వానాకాలం పంట పై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన ఇంచార్జ్ వ్యవసాయ సహాయ సంచాలకులు నర్సాపూర్ గంగామల్లు, శివ్వంపేట మండల వ్యవసాయ అధికారిని లావణ్య,,,, మాట్లాడుతూ రైతులు వర్షాకాలం లో నారు మాడి లో తీసుకోవలసి మెళుకువల గురించి అవగాహన కల్పించారు,అలాగే రైతులు తమ వివరాలను వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు అందించి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓఎస్ వినీత, భవాని,మౌనిక రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ 30 వసంతాల దినోత్సవం ఘనంగా నిర్వహించాలి.

ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ మాదిగ



**అల్లాదుర్గం జూన్ 30 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం. ఎమ్మార్పీఎస్ 30 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఆవిర్భావ దినోత్సవం వైభవంగా జరుపుకోవాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు జిల్లా ఇంచార్జ్ విజయ మాదిగ కోరారు. సోమవారం అల్లాదుర్గంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ జులై 7న ఎమ్మార్పీఎస్ వేడుకల్లో భాగంగా ప్రతి ఒక్క గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండాలు ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవం వైభవంగా జరుపుకోవాలని అన్నారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం ద్వారా వర్గీకరణ సాధ్యమైందని, మాదిగ సోదరులు ఈ ఉత్సవాన్ని పండుగల నిర్వహించాలని కోరారు. ఎమ్మార్పీఎస్ నూతన ఉరవడితో ఎమ్మార్పీఎస్ పోరాటాలు చేయబోతుందన్నారు. అనంతరం ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు మురళి మాట్లాడుతూ మాదిగల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టి, ఎన్నో ఏళ్లుగా పోరాటాలు చేసిన మందకృష్ణ మాదిగ కృషి ఫలితమే వర్గీకరణ సాధ్యమైందని, పద్మశ్రీ తో కేంద్రం సత్కరించిన అవార్డులు జాతికి అంకితం ఇవ్వడం గొప్ప విషయం అన్నారు. గ్రామ గ్రామా న ఎమ్మార్పీఎస్ కమిటీలు వేయడం జరిగిందని, మండలంలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బలరాం, బాలకృష్ణ, రాజు సాయిలు రమేష్ తదితరులు ఉన్నారు.

## ఉరిశిక్ష పడుతుందేమో అనే భయంతో ఆత్మహత్యాయత్నం..

సెల్ఫీ వీడియో తీస్తూ!



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 30:** ఫోక్సో కేసులో ఉరిశిక్ష పడుతుందేమో అనే భయంతో సెల్ఫీ వీడియో తీస్తూ,ఓ యువకుడు ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన సోమవారం ఉదయం చోటు చేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని శభాష్ పల్లి గ్రామానికి చెందిన పానగారి సుధాకర్ గత రెండు సంవత్సరాల క్రితం మైనర్ బాలికపై అత్యాచార ప్రయత్నం చేయడంతో ఫోక్సో కేసు నమోదు అయ్యింది.జైలుకు వెళ్లి వచ్చాడు.అనంతరం కేసు ట్రయల్ కు రావడంతో ఉరి శిక్ష పడుతుందేమో అని భయంతో సోమవారం నర్సాపూర్ శివారులో సెల్ఫీ వీడియో తీస్తూ గడ్డి మందు తాగాడు.తన అన్న తో పాటు స్నేహితులకు షేర్ చేయడంతో వెంటనే అక్కడికి చేరుకుని సంగారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు.ఈ కేసుపై పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు. నేను ఏ తప్పు చేయలేదు...సెల్ఫీ వీడియో తీస్తూ గడ్డి మందు తాగిన యువకుడు నేను ఏ తప్పు చేయలేదు, పిల్లలను తలుచుకుంటే మస్తు ఏడుపొస్తుంది,చనిపోయే ముందు కూడా నేను నిజమే చెబుతున్నాను నిజంగా నేను ఏ తప్పు చేయలేదు నాకు చనిపోవాలని లేదు,అందరూ నన్ను క్షమించాలి అనే సంభాషణతో గడ్డి మందు తాగి ఆత్మ హత్య యత్నానికి ప్రయత్నించాడు.

# సబ్ స్టేషన్ తో రైతులకు మేలు



**?సబ్ స్టేషన్ కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సునీత రెడ్డి.** కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్30 మండల పరిధిలోని మహమ్మద్ నగర్ కొత్త గేటు వద్ద నూతనంగా నిర్మిస్తున్న 32/ 11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి నర్సాపూర్ ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై భూమి పూజ చేశారు ఈ సందర్భంగా మహమ్మద్ గ్రామ మాజీ సర్పంచ్ దివ్య మహిపాల్ రెడ్డి గ్రామస్తులు సునీత రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా సునీత రెడ్డి మాట్లాడుతూ నూతన సబ్ స్టేషన్ తో పరిసర గ్రామాలకు రైతులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు గత ప్రభుత్వ బీఆర్ఎస్ హయంలోనే కోటి యాభై లక్షల రూపాయలతో మంజూరు చేయించడం జరిగిందన్నారు. కొత్త సబ్ స్టేషన్ తో లో వోల్టేజ్ సమస్యలు తీరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సారా రామా గౌడ్ ,అమర్సింగ్ ,నాయకులు నవీన్ కుమార్ గుప్తా ,ప్రవీణ్ కుమార్ కిషోర్ గౌడ్, మనోహర్ రెడ్డి,రవి సాగర్, పోల నవీన్ కుమార్, మంగళపర్తి సందీప్ కుమార్,బురిగారి వెంకన్న, ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అనసూయమ్మ కు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అశ్రునివాళి



**తొగుట జూన్ 30 (ప్రజా జ్యోతి ):** మండలంలోని కాన్గల్ కు చెందిన బాసిరెడ్డి గారి అనసూయమ్మ గారి మరణం చాలా బాధాకరమని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు..మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్ తో కలిసి కాన్గల్ లో అనసూయమ్మ భౌతిక కాయనికి నివాళిలు అర్పించి, ప్రగాఢ సంతాపం ప్రకటించారు.. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. బాసిరెడ్డి రాంభూపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి లను పరామర్శించారు పరామర్శించిన వారిలో మాజీ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, సొసైటీ చైర్మన్ లు కే హరికృష్ణ రెడ్డి, శేర్ల కైలాసం, బి ఆర్ ఎస్ నాయకులు బాణపురం కృష్ణారెడ్డి, కడతల రవీందర్ రెడ్డి, కొత్త కిషన్ రెడ్డి, నామిలే భాస్కరా చారి, సుక్కురి లింగం, తౌడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ ను అకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

- విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి



**తూప్రాన్ ప్రజా జ్యోతి జూన్ 30** తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య, సిబ్బంది వివరాలు వార్డెన్ ను అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్ మరియు కిచెన్ ను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన వివరాలను, మెనును అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందుతున్న వసతులు మెనూ, స్టోర్ రూమ్ నిత్యవసర వస్తువులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పిస్తున్నామని, సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్ నోట్ బుక్స్, యూనిఫా కూడా అందించడం జరిగింది అన్నారు. ప్రభుత్వం సంక్షేమ హాస్టల్స్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో మెనూతోపాటు సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సాధించిందని తెలిపారు. హాస్టల్లో కొన్ని ఫ్యాన్లు కావాలని, లైటింగ్ సమస్యను నివృత్తి చేయాలని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే సమస్యను పరిష్కరించి చర్యలు తీసుకోవాలని వార్డెన్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వార్డెన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.